కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

రెగ్యులరైజేషన్ భిక్ష కాదు..హక్కు

ములుగురూరల్, జనవరి 1 : సమగ్ర శిక్షా ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, ఆది తమ హక్కు అని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె 23వ రోజుకు చేరింది. సోమవారం ప్రభుత్వం ద్వారా జరిపిన చర్చలు విఫలం కావడంతో బుధవారం కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా తమ స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమకు తగిన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం సరైందని కాదని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి కుమార్‌పాడ్యా, ఉపాధ్యక్షులు ఫిరోజ్, చిరంజీవి, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరీ, దేవేందర్, చందన, స్వరూప, మమత, సుబ్బారెడ్డి, రమేశ్, తిరుమల, చందన, వసంతరావు, గంగాధర్, ఉమాదేవి, సుజాత, ప్రతిభ, శారద, సుహాసిని, స్వప్నలత, యశోధ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల రక్షణలో రాజీపడేది లేదు

- కార్మికులు గైర్హాజరు శాతాన్ని తగ్గించాలి
- జనవరి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 5.92 లక్షల టన్నులు
- భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, జనవరి 1 : ఉద్యోగుల రక్షణలో రాజీ పడేది లేదని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా జీఎం ఏ రాజేశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 5.42 లక్షల టన్నులు పెట్టుకోగా 4.2 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించామని తెలిపారు. జనవరి నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 5.92 లక్షల టన్నులు పెట్టుకున్నామని, ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తి పెంచే విధంగా కార్మికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

కారుణ్య నియామకాలు వెంటవెంటనే అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిసెంబర్ నెలలో ఏడుగురు ఉద్యోగ విరమణ పొందారని, డిసెంబర్ 30న క్వార్టర్స్ కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. అర్హత కలిగిన 258 ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ ప్రమోషన్ ఆర్డర్లు అందించామని చెప్పారు. ఉద్యోగుల రక్షణ విషయంలో రాజీపడేది లేదని, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని జీఎం కోరారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

వరుణ్, నిహారికలతో కోచ్‌లు

ములుగురూరల్, జనవరి 1 : సీఎం కప్ పోటీల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ములుగు జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ప్రతిభ కనబర్చినట్లు జిల్లా క్రీడల అధికారి తుల రవి బుధవారం తెలిపారు. అండర్-20 విభాగంలో జావెలిన్ త్రోలో పీ నిహారిక, షాట్‌పుట్‌లో జీ వరుణ్ బ్రాంజ్ మెడల్స్ గెలిచారని తెలిపారు. ఈ మేరకు వి ద్యార్థులకు అభినందనలు తెలిపా రు. క్రీడాకారులను జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, కోచ్‌లు ఆదినారాయణ, రాజు, కుమారస్వామి, దేవేందర్, లావణ్య, కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

ఏటూరునాగారం : వేడుకల్లో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ బృందం

కన్నాయిగూడెం : న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ ఇంటి ముందు వేసిన ముగ్గు

వెంకటాపూర్ : రామప్ప ఆలయంలో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- రెండు జిల్లాల వ్యాప్తంగా కేక్‌లు కట్ చేసిన ప్రజలు
- ఇండ్ల ముందు ముగ్గులతో అలంకరణ
- ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు

కృష్ణకాలనీ : జిల్లా కేంద్రంలో బేకరీ షాప్ నుంచి కేక్ కొనుగోలు చేస్తున్న ప్రజలు

కృష్ణ కాలనీ/ఏటూరునాగారం/మంగపేట/వెంకటాపురం(నూగూరు)/కన్నాయిగూడెం/వెంకటాపూర్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను ములుగు, భూపాలపల్లి జిల్లాల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి కేక్‌లు కట్ చేశారు. డీజేలతో డ్యాన్స్‌లు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. బుధవారం ఉదయం ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. మహిళలు అనేక రకాల రంగులతో ఇండ్ల ముందు వాకిళ్లలో ముగ్గులు వేశారు. ఏటూరునాగారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాటలు పాడారు. శ్రీ సీతారామచంద్రస్వామి చిత్ర పటాన్ని కాతయాదగిరికి అడ్వకేట్ వెంకటేశ్వర్లు బహూకరించారు. కార్యక్రమంలో అడ్వకేట్ వైద్యుల వెంకటేశ్వర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఎంఈ వో కొయ్యడ మల్లయ్య, నూతి కృష్ణమూర్తి, కాత యాదగిరి, చిటమట రఘు, గడదాసు సునీల్‌కుమార్, వావిలాల ఎల్లయ్య, ఎర్ర ల ఎల్లయ్య, అక్తర్, వావిలాల సాంబశివరావు, ముక్కెర భిక్షపతి, తక్కళ్లపల్లి సంపత్‌రావు, పాలకుర్తి శ్రీనివాస్, రాజబాబు, గోస్కుల రాంబాబు, ఆరీఫ్, దుర్గారావు, సత్యాగ్రహచారి పాల్గొన్నారు. మంగపేటలోని ఆగాపే చర్చితోపాటు, పలు చర్చిల్లో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్లు ఆదాం, విజయరాజు, దేవరాజు, కృపానిధి, జానేశ్, ఇమ్మానుయేల్, బర్నబాస్, ప్రేమానందం, శ్రీనివాసపాల్ పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు), కన్నాయిగూడెం మండలాల్లోని గ్రామాల్లో న్యూఇయర్ సందర్భంగా సంద డి నెలకొంది. కాగా, ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు, పర్యాటకులు, అధికారులతో కిటకిటలాడింది. భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. సుమారు 10వేల మంది భక్తులు పూజలు చేశారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్ శుభాకాంక్షలు

భూపాలపల్లి రూరల్ : నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద సమృద్ధి కలుగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేలా కృషి చేస్తానన్నారు. అనంతరం పలు పత్రికల నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రవాణాశాఖ సిబ్బంది

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

ములుగురూరల్, జనవరి 1 : ములుగు జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయం నుంచి సిబ్బంది, స్థానికులు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం నుంచి ములుగు ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి ప్రజలకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన కాగితాలను, లైసెన్స్‌లను పొంది ఉండాలని అన్నారు.

భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటిన మిత్ర బృందం

పల్లె ప్రకృతి వనంలో ఔషధ మొక్కల పెంపకం

మహాముత్తారం, జనవరి 1 : మహాముత్తారంలో ప్రకృతి ప్రేమికులు తమ ఆలోచనను ఆచరణలో పెట్టి చూపించారు. గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అయితే, వాటి సంరక్షణ చూసే వారు లేక పోవడంతో అందులోని మొక్కలు ఎండిపోయాయి. ఈ క్రమంలో ప్రకృతి ప్రేమికులు గొప్పగా ఆలోచించి భవిష్యత్ తరాల కోసం ఏకంగా ఔషధ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ప్రకృతి ప్రేమికులు పల్లె ప్రకృతి వనంలో ఔషధ మొక్కల పెంపకం ప్రారంభించారు. 2021లో ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వానికి కేటాయించిన స్థలంలో పంచాయతీ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేశారు. అయితే, మూడేళ్లుగా మొక్కల సంరక్షణపై సరైన చర్యలు చేపట్టకపోవడంతో అవి ఎండిపోయాయి. మహాముత్తారం మండలానికి చెందిన ప్రకృతి ప్రేమికుల మిత్ర బృందం పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటాలని నిర్ణయించింది. ఈ క్రమంలో కొంత మంది దాతలు చేయూతనందించారు. అలాగే గ్రామస్తులు సైతం సహకారం అందించడంతో ఏకంగా ఔషధ మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు అందరికి ఆరోగ్యాన్నిచ్చే అన్ని రకాల ఔషధ మొక్కల్ని తీసుకొచ్చి పల్లె ప్రకృతి వనంలో నాటారు. గ్రామానికి చెందిన బానోత్ రాజునాయక్, అజ్మీరా డాకు నాయక్, పెరుమాండ్ల సురేశ్, చంద్రగిరి రవి, రంగు శ్రీనివాస్, ఆలోత్ ప్రతాప్ వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. ప్రస్తుతం రావి, వేప, ఉసిరి, మారేడు, నేరేడు, జమ్మి, మర్రి, పనస, ఎలక, అల్లనేరేడు, పాల, మోదుగ, మామిడితో పాటు పూల మొక్కలను నాటారు.

రామప్ప చెరువు నీటిని విడుదల చేస్తున్న అధికారులు

రామప్ప చెరువు నీటి విడుదల

వెంకటాపూర్, డిసెంబర్ 1 : మండలంలోని పాలంపేట రామప్ప చెరువు నీటిని బుధవారం యాసంగి పంట కోసం నీటి పారుదలశాఖ డీఈ రవీందర్‌రెడ్డి రైతులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట కోసం 130రోజులపాటు రామప్ప చెరువు నీటిని అన్ని కాల్వల ద్వారా విడుదల చేస్తామని, 130రోజుల్లో వచ్చే వరి రకాలనే రైతులు పండించాలని తెలిపా రు. కార్యక్రమంలో ఏఈ జయంతి, రైతులు తడండ్ల గోపాల్, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, బుర్ర సమ్మయ్య పాల్గొన్నారు.

సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు

ములుగురూరల్, జనవరి 1 : పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం సేవా పతకాలను ప్రకటించారు. ములుగు జిల్లా నుంచి 13మంది పోలీస్ అధికారులు సేవా పతకాలకు ఎంపికయ్యారు. కఠిన సేవా పతకం విభాగంలో ఏఆర్ కానిస్టేబుల్ ఓ రాజేశ్, బీ కన్నయ్య, జే సురేశ్, పీ అన్వేశ్ ఎంపికయ్యారు. ఉత్తమ సేవా పతకం విభాగంలో డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఏఎస్సై బీ శంకరయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం విజయకర్‌రావు ఎంపికయ్యారు. సేవా పతకం విభాగంలో ఏఆర్ ఎస్సైలు పీ వెంకట్‌రెడ్డి, ఎండీ నజీమోద్దీన్, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్స్ జే రాములు, బీ జనార్దన్, ఎండీ మధుఅలీ, ఎస్ రాజు, టీ నవీన్‌కుమార్ ఎంపికయ్యారు. జిల్లా నుంచి ఎంపికైన పోలీస్ అధికారులందరినీ ప్రశంసిస్తూ జిల్లా ఎస్పీ పీ శబరీష్ ప్రకటన విడుదల చేశారు.

'ఇందిరమ్మ సర్వే అధికారిని తొలగించాలి'

మహాముత్తారం, జనవరి 1 : మండలంలోని దొబ్బల్‌పాడ్, దొతుపల్లి గ్రామంలో అమాయక గిరిజన నిరుపేదలను ఇందిరమ్మ సర్వే అధికారి ఇండ్లు ఇప్పిస్తామని నమ్మించి అక్రమంగా డబ్బులు వసూల్ చేసిన టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్‌ను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని గిరిజన సంఘ నాయకులు రూబిన్ డిమాండ్ చేశారు. సర్వే పేరుతో డబ్బులు ఇవ్వకుంటే ఇండ్లు రావని మాయమాటలు చెప్పి ఇస్టానుసారంగా డబ్బులు వసూలు చేసిన అధికారి ప్రసాద్‌ను విధుల నుంచి తొలగించకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ధాన్యం లోడ్ లారీ బోల్తా

గోవిందరావుపేట, జనవరి 1 : పస్రా శివారులోని గుండ్లవాగు బ్రిడ్జి సమీపంలోని మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు అదుపు తప్పి బుధవారం ఉదయం ధాన్యం లోడ్ లారీ బోల్తా పడింది. ధాన్యం బస్తాలు దెబ్బతినగా డ్రైవర్ ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. తాడ్వాయి నుంచి గోవిందరావుపేట వైపు వస్తున్న లారీ ఒక్క సారిగా బోల్తా పడటంతో లారీలోని ధాన్యాన్ని మరో లారీ ద్వారా తరలించారు.

డాగ్‌తో తనిఖీ చేస్తున్న ఎస్సై సతీశ్

మత్తు పదార్థాలతో జీవితం అంధకారం

దుకాణాల్లో ఎస్సై సతీశ్ తనిఖీలు

వెంకటాపూర్, జనవరి 1 : మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లోని పలు దుకాణాల్లో డాగ్ స్క్వాడ్ బృందంతో గంజాయి. డ్రగ్స్ నిర్మూలనకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఎస్సై జక్కుల సతీశ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిలతో జీవితం అంధకారం అవుతుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయి. గంజాయి, డ్రగ్స్ విని యోగం, రవాణాపై పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. డాగ్స్ స్క్వాడ్ బృందం, ఏఎస్సై, పోలీసులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

ములుగురూరల్, జనవరి 1 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన ములుగు మండలంలోని గట్టమ్మ ఆలయం సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం.. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన ఏలూరు శ్రీనివాస్‌రెడ్డి(42) గట్టమ్మ గుడి వైపు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలిని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

గణపురం, జనవరి 1 : కుటుంబంలో జరిగిన చిన్న గొడవ కారణంగా మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం గ్రామానికి చెందిన చిలుమోజు కృష్ణ(25) కుటుంబ సభ్యులతో గొడవ జరగడంతో మనస్తాపం చెందాడు. దీంతో ఇంట్లో ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య దీపిక, ఒక కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

భూపాలపల్లి రూరల్, జనవరి 1 : భూపాలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు భూపాలపల్లి సీఐ నరేశ్‌కుమార్ బుధవారం రాత్రి తెలిపారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో గణేశ్ చౌక్ నుంచి శాంతినగర్‌కు వెళ్తున్న గాజుల వెంకటయ్య(52)ను చంటి శ్రీకాంత్ అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ నడుపుకుంటూ వచ్చి వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో వెంకటయ్య తలకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. అతడు చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుడి భార్య గాజుల ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నిఘా నేత్రాల నిర్వహణపై నిర్లక్ష్యం

వై జంక్షన్‌లో పనిచేయని సీసీ కెమెరాలు

జగన్నాథపురం వైజంక్షన్‌లో వృథాగా ఉన్న సీసీ కెమెరాలు

వాజేడు, జనవరి 1 : నేరాల కట్టడికి పోలీసులు గ్రామాలతోపాటు ప్రధాన రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని జాతీయ రహదారిపై జగన్నాథపురం వై జంక్షన్‌లో పోలీసు అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో పనిచేయకుండా వృథాగా దర్శనమిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌తోపాటు హైదరాబాద్, వరంగల్, ఏటూరునాగారం, వెంకటాపురం, భద్రాచలంకు ఈ రహదారి గుండా వెళ్తుంటారు. ఈ క్రమంలో సీసీ కెమెరాల అవసరం ఎంతైనా ఉందని, వెంటనే సీసీ కెమెరాలను వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు. అలాగే, రాత్రి సమయాల్లో బస్సులు, వాహనాల కోసం వేచి ఉండే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం : మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

మహదేవపూర్/మహాముత్తారం/కాటారం,జనవరి 1 : వివిధ కారణాలతో మరణించిన పలు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పరామర్శించారు. మహదేవపూర్ మండల కేంద్రంలో చిగురు వేణుగోపాల్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. పుట్ట మధు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, తడకల రమేశ్, ఆన్కారి ప్రకాశ్, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, జాగృతి మహేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో తాళ్లపెల్లి సారయ్య, మహాముత్తారం గ్రామంలో బొతు సదవలి తల్లి పోచమ్మ, నర్సింగాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు లక్కిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నానమ్మ మధునమ్మ ఇటీవల మరణించారు. వారి చిత్రపటాలకు పుట్ట మధు పూలు వేసి నివాళులర్పించారు. వారి వెంట మండల నాయకులు పాల్గొన్నారు. కాటారం మండల కేంద్రంలో బొడ్డు లక్ష్మీనారాయణ, డొంగిరి బుచ్చయ్య, బొమ్మన మొండక్క ఇటీవల మరణించారు. పుట్ట మధు బుధవారం వారి ఇళ్లకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బాధితకుటుంబ సభ్యులను పరామర్శించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, పంతకాని సడవలి, మండల లక్ష్మారెడ్డి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సదవలి, శ్రీలక్ష్మీచౌదరి, వంగల రాజేందర్‌చారి, జక్కు శ్రవణ్, జాడి శ్రీశైలం, చల్ల శేఖర్, కొండపర్తి రవి, గడ్డం చంద్రయ్య, పోడేటి లింగయ్య, రామిల్ల రాజు, బొడ్డు సుధాకర్, రత్న రమేశ్‌రెడ్డి, నాగమణి, బోడ తిరుపతి, గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి ఉత్తర్వులు అందజేస్తున్న దృశ్యం.

కేటీకే ఓసీ-3లో ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందజేత

గణపురం, జనవరి 1 : కేటీకే ఓసీ-3 ప్రాజెక్టులో అర్హత గల ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఉత్తర్వులు బుధవారం ప్రాజెక్టు మేనేజర్లు భానుప్రసాద్ , శ్రీనివాస్, రాంబాబు అందజేశారు. యూనియన్ నాయకులు, ఉద్యోగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్లు మాట్లాడుతూ పదోన్నతులు ఉద్యోగుల్లో బాధ్యతను పెంపొందించడంతోపాటు, ప్రాజెక్టు లక్ష్యాల సాధనకు ఉత్సాహాన్ని అందించాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అన్ని వర్గాల ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని మేనేజర్లు కోరారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి

ఆటో కార్మికులకు అవగాహన కల్పిస్తున్న డీటీవో సందాని

కృష్ణ కాలనీ, జనవరి 1 : ప్రమాదాల నివారణకు వాహనదారులతోపాటు బాటసారులు సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి రవాణా శాఖ అధికారి ఎండీ సంధాని అన్నారు. బుధవారం భూపాలపల్లిలోని అంబేద్కర్ సెంటర్‌లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీవో మాట్లాడుతూ వాహనదారులకు అవగాహన లేని కారణంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీవో కార్యాలయ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

ములుగురూరల్ : సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీలు

ఏటూరునాగారం : సమ్మెలో పాల్గొన్న హమాలీలు

చిట్యాల : సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీల సమ్మె

పెంచిన హమాలీ రేట్ల జీవోను అమలు చేయాలి

రెండు జిల్లాల వ్యాప్తంగా నిరసనలు

మహదేవపూర్ : సమ్మెలో పాల్గొన్న సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకులు

ములుగురూరల్/మహదేవపూర్/ఏటూరునా గారం/చిట్యాల, జనవరి 1 : పెంచిన హమాలీ రేట్ల జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద రాష్ట్ర సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో హమాలీలు బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లు, సమస్యలను పరిష్కరించాలన్నారు. చేసిన కష్టానికి తగ్గట్లుగా ఆదాయం రావడం లేదని, దీంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన హమాలీ రేట్ల జీవోను అమలు చేయాలని కోరారు. సమ్మెలో హమాలీలు రమేశ్, రాజు, రాంబాబు, రఘు, రవి, భిక్షపతి, రాకేశ్, పైడి, నరేశ్ పాల్గొన్నారు. హమాలీ కార్మికుల రేట్ల పెంపునకు సంబంధించి జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహదేవపూర్ మండల కేంద్రంలో సివిల్ సప్లయ్ గోదాం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ సంఘం కూలీలు నిరవధిక సమ్మె చేపట్టారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీశ్ దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో హమాలీ సంఘం మేస్త్రీ కాల్నేని రాములు, బాలయ్య, హరిబాబు, అంజన్న, సంపత్ సంతోష్, వెంకటయ్య, రాజేశ్, పోచయ్య, ధర్మయ్య, బొందయ్య, రాజ య్య, వెంకటయ్య, ప్రశాంత్, సురేశ్, శేఖర్, లక్ష్మయ్య, కృష్ణ, మదినయ్య, స్వామి పాల్గొన్నారు ఏటూరునాగరం లో జరిగిన సమ్మెకు సీపీఐ మండల కార్యదర్శి నాసర్ సం ఘీభావం ప్రకటించారు. హమాలీ సంఘం నాయకులు వెల్దండి కొంరయ్య, వెల్దండి రాము దాసు, భిక్షపతి, కుమా ర్, రమేశ్, అకినేపల్లి రవి, శ్రీధర్, రాజు బాబు, సురేశ్, శ్రీను పాల్గొన్నారు. చిట్యాల సివిల్ సప్లయ్ హమాలీ మేస్త్రి సరిగొమ్ముల సురేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గోదాం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్‌కు రూ.26నుంచి రూ.35కు పెంచి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌక ర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలని కోరారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నర్సయ్య, దాసరపు సాంబయ్య, శీల పాక నాగరాజు, మలుగూరి ఐలయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**P